E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం



450 కి.మీ. ప్రయాణించిన పులి..
వయా ఆదిలాబాద్
» 3లో

(తేదీ) 08-09-2025 (వారం) సోమవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com

విని యోగం వృద్ధితో అధిక ఆదాయం
» 4లో



తెలుసు కదా.. బై బై!
» 5లో



ఉత్తమ దర్శకురాలు అనుపర్ణ రాయ్
» 5లో



సబలెంకా విజయఢంకా
» 6లో



# రేపే ఉపరాష్ట్రపతి ఎన్నిక

- » ఎన్‌డీఏ తరఫున సీపీ రాధాకృష్ణన్ 'ఇండీ' అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- » పోలింగ్‌కు రెండు కూటములూ సిద్ధం
- » ప్రధాని మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీలకు వర్క్‌షాప్
- » నేడు విపక్షాల సభ్యులకు మాక్ పోల్
- » సంఖ్యాబలం ఎన్‌డీఏ వైపే
- » పార్లమెంటు ఉభయసభల్లో ప్రస్తుతం 781 మంది సభ్యులు
- » వీరిలో పాలక కూటమి సంఖ్య 425
- » 'ఇండీ'కి 311, ఇతరులకు 45
- » క్రాస్ ఓటింగ్‌పై కాంగ్రెస్ ఆశలు



ఈకబురు , న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరిగే ఎన్నికల్లో పార్లమెంటు ఉభయసభల సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. తమ తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో

తరువాయి 2లో

# సీఎం రేవంత్‌తో 'బీఆర్ఎస్ ఎమ్మెల్యేల' కీలక భేటీ

- » అదనపు అడ్వకేట్ జనరల్‌తో కలిసి గంటకు పైగా చర్చ
- » సుప్రీంకోర్టు డెడ్‌లైన్, స్పీకర్ నోటీసులు, బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహాల నేపథ్యంలో సమావేశానికి ప్రాధాన్యత
- » నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చించామని బయటకు చెబుతున్న ఎమ్మెల్యేలు
- » కానీ తాము పార్టీ మారలేదంటూ స్పీకర్‌కు సమాధానం ఇవ్వాలని భేటీలో నిర్ణయం?
- » భవిష్యత్ వ్యూహం, స్పీకర్‌కు ఏం జవాబు చెప్పాలో నిర్ధారించుకునేందుకే అంటున్న రాజకీయ వర్గాలు
- » అన్ని విషయాల్లో తాను అండగా ఉంటానని ముఖ్యమంత్రి భరోసా!
- » కడియం శ్రీహరి మినహా 9 మంది హాజరు
- » భట్టి విక్రమార్క, పొంగులేటి, శ్రీధర్‌బాబు, మహేశ్‌గౌడ్ కూడా..



ఈకబురు , హైదరాబాద్: రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 9 మంది ఎమ్మెల్యేలు ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో దాదాపు గంటకు పైగా జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, న్యాయ నిపుణులు కూడా హాజరు కావడం విశేషం. వీరి అనర్హత విషయంలో సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించడం, సుప్రీం ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయింపుపై జవాబు చెప్పాలని అసెంబ్లీ స్పీకర్ జారీ చేసిన నోటీసుల గడువు ముగుస్తుండడం, మరోవైపు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆ పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో సీఎంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.
సమావేశంలో తమ నియోజకవర్గాల అభివృద్ధి తమకు పాత కాంగ్రెస్ నేతలతో ఉన్న సమస్యల పరిష్కారం పైనే చర్చించామని ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ వర్గాలు బయటకు చెబుతున్నప్పటికీ.. రాజకీయ వర్గాల్లో మాత్రం మరో చర్చ జరుగుతోంది. సుప్రీంకోర్టులో కేసు, స్పీకర్ జారీ చేసిన నోటీసుల విషయంలో వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఎలా ముందుకు వెళ్లాలి? ఏం చెప్పాలి అనేది నిర్ణయించేందుకే ఈ భేటీ జరిగిందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.

తరువాయి 2లో

# ట్రంప్‌పై నిరసన గళం

- » వాషింగ్టన్‌లో ఫెడరల్ దళాలకు నిరసనగా భారీ ర్యాలీ

» 3లో



# 'మోదీజీ దేశం మొత్తం మీ వెనకే ఉంది.. మీ దమ్మేంటో ట్రంప్‌కు చూపించండి'



» 2లో



# మద్యం నిందితులకు బెయిల్ రద్దు చేయండి

ఏసీబీ కోర్టు తీర్పుపై హైకోర్టులో సీఐడీ వ్యాజ్యాలు
నేడు విచారణకు సీజే అనుమతి



ఈకబురు :మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితులు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేస్తూ శనివారం విజయవాడ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ అదే రోజు రాత్రి సీఐడీ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ మేరకు అత్యవసరంగా మూడు వేర్వేరు హౌస్‌మోషన్ పిటిషన్లు దాఖలు చేసింది. నిందితుల పాత్రపై సీఐడీ అధికారులు సమర్పించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకోవడంలో ఏసీబీ కోర్టు విఫలమైందని.. నేర ఘటనలో ఇమిడి ఉన్న మొత్తం సొమ్ము స్వాధీనం చేసుకోలేదనే కారణంతో బెయిల్ మంజూరు చేయడం సరికాదని పేర్కొంది. ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించింది. సీఐడీ పిటిషన్ల గురించి శనివారం రాత్రి రిజిస్ట్రార్ (జ్యుడీషియల్).. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లగా.. వాటిపై సోమవారం సంబంధిత బెంచ్ విచారణ జరిపేందుకు అనుమతిచ్చారు..

# జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మజ్లిస్ మద్దతు





» 2లో



# రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు

- » బీసీ రిజర్వేషన్లకు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలే అడ్డు
- » బీజేపీ బండారం బయట పెట్టేందుకే 15న కామారెడ్డిలో సభ
- » పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

ఈకబురు , కామారెడ్డి: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించిన తర్వాతే ఎన్నికలకు వెళతామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆలస్యమైనా సరే రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధిస్తామన్నారు. బీసీలకు అన్యాయం చేస్తున్న బీజేపీ బండారాన్ని బయటపెట్టి, రిజర్వేషన్లకు అడ్డుతగిలేవారి భరతం పట్టేందుకు ఈనెల 15న కామారెడ్డి లో రెండు లక్షల మందితో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగా చేసిన డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న వాగ్దానం మేరకు తాము అధికారంలోకి రాగానే శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసి, బీసీల జనాభా లెక్కలు తేల్చామన్నారు. దీని ప్రకారం బీసీలు 56.33 శాతం మంది ఉన్నట్లు తేలిందని, అందుకు అనుగుణంగా స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం సాధించిందని పేర్కొన్నారు. అయితే ఆ బిల్లును గవర్నర్ కేంద్రానికి పంపితే అక్కడ చట్టం చేయడానికి సహకరించాల్సిన బండి సంజయ్, కిషన్‌రెడ్డి అడ్డు తగులుతున్నారన్నారు.


తరువాయి 2లో

# గురుకులాల ఖ్యాతి దిగజారింది



» 2లో

# భారత్ లో ప్రారంభమైన సంపూర్ణ చంద్రగ్రహణం



» ఆదివారం రాత్రి 9:50 గంటలకు మొదలు
» రాత్రి 1:31 గంటలకు ముగింపు
» కొన్ని ప్రాంతాల్లో బ్లడ్ మూన్‌గా దర్శనం
» ఎరుపు రంగులో కనువిందు చేయనున్న చంద్రుడు

» 2లో

# ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..



» 2లో

ఈ-కబురు
08-09-2025
సోమవారం
e-kaburu.com

మొదటి పేజీ తరువాయి

# రేపే ఉపరాష్ట్రపతి ఎన్నిక



పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. తమ తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచన చేయాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయించారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరిస్తుంది. రాత్రికి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే వారికి విందు ఇవ్వనున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు భవనంలోని వసుధలో ఎఫ్101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు లెక్కించి ఫలితం ప్రకటిస్తారు.

ఎన్‌డీఏ వైపే మొగ్గు!

ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మంది (లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది) ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్‌ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. శిరోమణి అకాలీదళ్ వంటి ఏక సభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగనున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు.

గతంలో ఎవరికెన్ని..?

2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనప్పుడు 516 ఓట్లు సాధించగా.. ప్రత్యర్థి గోపాల కృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది.

చెల్లని ఓట్లపై బెంగ..

చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేకపోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

వెనుక వరుసలో మోదీ

ప్రధాని మోదీ వర్క్‌షాప్‌లో వెనుక వరుసలో ఉన్న ఎంపీలతో పాటు కూర్చోవడం విశేషం. ఆయన్ను ఈ సందర్భంగా బీజేపీ ఎంపీలు సత్కరించారు. పేద, మధ్యతరగతికి భారీ ఊరట కల్పించేలా జీఎస్‌టీ 2.0 సంస్కరణలు తెచ్చినందుకు ప్రశంసలు కురిపించారు. సవరించిన జీఎస్‌టీ దసరా నవరాత్రుల తొలి రోజైన ఈ నెల 22 నుంచి అమల్లోకి రానున్న సంగతి తెలిసిందే. '2027నాటికి అభివృద్ధి భారతం', సామాజిక మాధ్యమాలను ఎంపీలు సమర్థంగా వినియోగించుకోవడం' అనే అంశాలపై ఎంపీలు ఉదయం చర్చించారు. మధ్యాహ్నం వారంతా వివిధ కమిటీలుగా ఏర్పడి.. వ్యవసాయం, రక్షణ, ఇంధన, విద్య,రైల్వే, రవాణా శాఖలపై చర్చించారు. సోమవారం పూర్తిగా ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌లో శిక్షణపైనే వర్క్‌షాప్ దృష్టి కేంద్రీకరిస్తుంది.

అంకెల

మొదటి పేజీ తరువాయి

# జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మజ్లిస్ మద్దతు



ఈ-కబురు , ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మజ్లిస్ తన మద్దతు ప్రకటించింది. సీఎం రేవంత్‌రెడ్డి మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీకి ఫోన్ చేసి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరిన నేపథ్యంలో.. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుందని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వడమే సమంజసమని భావిస్తున్నట్లు ఒవైసీ పేర్కొన్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.



మొదటి పేజీ తరువాయి

# సీఎం రేవంత్‌తో 'బీఆర్ఎస్ ఎమ్మెల్యేల' కీలక భేటీ

వీరి అనర్హత విషయంలో సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించడం, సుప్రీం ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయింపుపై జవాబు చెప్పాలని అసెంబ్లీ స్పీకర్ జారీ చేసిన నోటీసుల గడువు ముగుస్తుండడం, మరోవైపు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆ పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో సీఎంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. సమావేశంలో తమ నియోజకవర్గాల అభివృద్ధి తమకు పాత కాంగ్రెస్ నేతలతో ఉన్న సమస్యల పరిష్కారం పైనే చర్చించామని ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ వర్గాలు బయటకు చెబుతున్నప్పటికీ.. రాజకీయ వర్గాల్లో మాత్రం మరో చర్చ జరుగుతోంది. సుప్రీంకోర్టులో కేసు, స్పీకర్ జారీ చేసిన నోటీసుల విషయంలో వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఎలా ముందుకు వెళ్లాలి? ఏం చెప్పాలి అనేది నిర్ణయించేందుకే ఈ భేటీ జరిగిందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.

సమావేశంలో ఏజీ..!

ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌తో పాటు అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్‌రెడ్డి కూడా పాల్గొనడం విశేషం. కాగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మహీపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, తెల్లం వెంకటరావు, కాలె యాదయ్యలు పాల్గొన్నారు.


మరో ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరుకాలేదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఈ భేటీలో ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు, స్పీకర్ ఇచ్చిన నోటీసులపై చర్చ జరిగింది. దీంతో పాటు ఈ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, స్థానిక కాంగ్రెస్ నేతలతో ఉన్న సమస్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది.

అయితే స్పీకర్ ఇచ్చిన నోటీసులకు ఎలా సమాధానం ఇవ్వాలన్న అంశంపై న్యాయ నిపుణులతో చర్చించిన అనంతరం.. తాము పార్టీ మారలేదని, బీఆర్ఎస్ లోనే ఉన్నామని, నియోజకవర్గ అభివృద్ధి నిమిత్తమే ముఖ్యమంత్రిని కలిసామనే రీతిలో సమాధానమివ్వాలనే నిర్ణయానికి ఎమ్మెల్యేలు వచ్చి నట్టు తెలిసింది. ఈ సందర్భంగా సీఎం మాట్లా దుతూ..అన్ని విషయాల్లో తాను అండగా ఉం టా న ని , పార్టీని, తనను నమ్మి వ చ్చి న ఎమ్మెల్యేలను కా పా డు కు నే విషయంలో ఎట్టి ప రి స్థి తు ల్లోనూ వెనకాడ బో మ ని భరోసా ఇచ్చి న ట్టు తెలిసింది.


నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు వీలున్నంత మేర నిధులు మంజూరు చేస్తామని, నియోజకవర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని సూచించినట్టు సమాచారం. స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో పాటు పాత కాంగ్రెస్ నాయకత్వంతో సమన్వయంతో ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా కోర్టు కేసుల విషయంలో కూడా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్టు సమాచారం.

గతంలోనే కలవాలనుకున్నాం..

సమావేశం అనంతరం ఓ ఎమ్మెల్యే 'సాక్షి'తో మాట్లాడుతూ.. అందరం కలిసి సీఎంతో సమావేశం అవుదామని గతంలోనే నిర్ణయించుకున్నామని చెప్పారు. ఆ మేరకే ఆయన్ను కలిశామని, అనేక అంశాలపై చర్చించామని, సీఎం కూడా తమకు భరోసా ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్లామని నిర్ణయించుకున్నామని తెలిపారు.



# రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు



ఈకబురు , కామారెడ్డి: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించిన తర్వాతే ఎన్నికలకు వెళతామని టీపీ సీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆలస్యమైనా సరే రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధిస్తామన్నారు. బీసీలకు అన్యా యం చేస్తున్న బీజేపీ బండారాన్ని బయటపెట్టి, రిజర్వేషన్లకు అడ్డుతగిలేవారి భరతం పట్టేందుకు ఈనెల 15న కామారెడ్డి లో రెండు లక్షల మందితో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగా చేసిన డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న వాగ్దానం మేరకు తాము అధికారంలోకి రాగానే శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసి, బీసీల జనాభా లెక్కలు తేల్చామన్నారు. దీని ప్రకారం బీసీలు 56.33 శాతం మంది ఉన్నట్లు తేలిందని, అందుకు అనుగుణంగా స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం సాధించిందని పేర్కొన్నారు. అయితే ఆ బిల్లును గవర్నర్ కేంద్రానికి పంపితే అక్కడ చట్టం చేయడానికి సహకరించాల్సిన బండి సంజయ్, కిషన్‌రెడ్డి అడ్డు తగులుతున్నారన్నారు.

అమలు చేసి తీరుతాం..

'కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావులు బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడితే అర్థం ఉంటుంది కానీ, బండి సంజయ్ మున్నూ రు కాపు.. అయినా దేశ్‌ముఖ్‌లా వ్యవహరిస్తున్నారు'అని మహేశ్‌గౌడ్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి.. రెడ్డి అయినా బీసీల కోసం కష్టపడుతున్నారన్నారు. ధర్మపురి అర్వింద్ బీసీ ల గురించి మాట్లాడడం లేదని, ఈటల రాజేందర్ ముఖం చాటేశారని విమ ర్శించారు. బండికి పౌరుషం ఉంటే మోదీ, అమిత్‌షాలను ఒప్పించి రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత ఇప్పించాలని డిమాండ్ చేశారు.బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ఎన్నికల్లో దేవుడి పేరుతో ఓట్లడుక్కునే బిచ్చగాళ్ల ని ఆయన విమర్శించారు.ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ సురేశ్‌షెట్కార్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, మదన్ మోహన్‌రావు, తోట లక్ష్మీకాంతరావు, భూపతిరెడ్డి, ఆది శ్రీని వాస్, వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు.

# ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..



ఈకబురు :ములుగు మున్సిపాలిటీ, న్యూస్‌టుడే: ములుగు మున్సిపల్ కార్మికుడు మైదం మహేశ్ ఈ నెల 3న ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదివారం ఫోన్‌లో ఆరా తీశారు. మాధవరావుపల్లిలోని మహేశ్ కుటుంబాన్ని రెడ్‌కో మాజీ ఛైర్మన్ వై.సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి శ్రేణులు పరామర్శించాయి. ఈ సందర్భంగా మృతుడి తల్లి రాజమ్మతో కేటీఆర్ ఫోన్లో మాట్లాడారు. 'మహేశ్‌కు 6 నెలలుగా వేతనాలివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ.. శ్మశానవాటికలో పని చేయించారు. భార్యాపిల్లలు తిండి లేక అవస్థలు పడ్డారు. ఎంతో ఆవేదనకు గురైన నా కుమారుడు గడ్డి మందు తాగి చనిపోయాడని' రాజమ్మ ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'వేతనాలు అందక కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. దీనికి అసమర్థ కాంగ్రెస్సే కారణం. పైగా మంచినీళ్లు అనుకొని పురుగు మందు తాగి చనిపోయాడని ఓ వీడియోను సృష్టించి ప్రచారం చేస్తోంది. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే. కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి తెచ్చినందుకు సీఎం, మంత్రి సీతక్క క్షమాపణలు చెప్పాలి. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి. కార్మికులకు న్యాయం జరిగే వరకు భారత రాష్ట్ర సమితి పోరాటం చేస్తుంది. మహేశ్ కుటుంబానికి అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

# 'మోదీజీ దేశం మొత్తం మీ వెనకే ఉంది.. మీ దమ్మేంటో ట్రంప్‌కు చూపించండి'




ఈకబురు :మోదీజీ..ట్రంప్‌కు మీ దమ్మేంటో చూపించండి. యావత్‌దేశం మొత్తం మీ వెంట ఉంది'అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. ప్రధాని నరేంద్ర మోదిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రధాని నరేంద్రమోదీ ట్రంప్‌కు మీ దమ్మేంటో చూపించండి. దేశం మొత్తం మీ వెనుక ఉంది. అమెరికా మన ఎగుమతులపై 50 శాతం సుంకం విధిస్తోంది. మీరు అమెరికా దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. ట్రంప్ తలవంచుతాడో లేదో చూడండి'అని అన్నారు.

ఈ సందర్భంగా..కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమెరికా పత్తి దిగుమతులపై 11 శాతం సుంకం మినహాయింపు ఇచ్చిన నిర్ణయాన్ని కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. అమెరికా పత్తి దిగుమతి వల్ల మన రైతులకు మార్కెట్‌లో రూ.900 కన్నా తక్కువ ధర వస్తుంది. అమెరికా రైతులు ధనవంతులు అవుతారు, గుజరాత్ రైతులు బీదవుతారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

పత్తి పంట చేతికొచ్చే సమయం అక్టోబర్‌నవంబర్‌లో ఉండటంతో మార్కెట్ లేకపోవడం వల్ల రైతులు అప్పుల బారిన పడతారని, చివరికి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి అప్పులు తీసుకున్నారు. ఇప్పుడు వారు అప్పు ఎలా తీర్చాలి?'అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ట్రంప్ ప్రభుత్వానికి దాసోహమైందని ఆరోపించిన కేజ్రీవాల్ .. ట్రంప్‌కు మోదీ తలవంచారు. ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. మోదీ 100 శాతం సుంకం విధించాలని సూచించా

# భారత్ లో ప్రారంభమైన సంపూర్ణ చంద్రగ్రహణం



ఈకబురు : ఆకాశంలో ఓ అద్భుతమైన ఖగోళ పరిణామం చోటుచేసుకుంది. భారతదేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం ప్రారంభమైంది. ఈ గ్రహణం సమయంలో చంద్రుడు కొన్నిచోట్ల పూర్తి ఎరుపు రంగులో దర్శనమివ్వనుండటం విశేషం. దీన్నే ఖగోళ శాస్త్ర పరిభాషలో 'బ్లడ్ మూన్' అని పిలుస్తారు. ఈ అరుదైన దృశ్యం ప్రజలను ఎంతగానో ఆకట్టుకోనుంది.వివరాల్లోకి వెళితే, భారత కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 9 గంటల 50 నిమిషాలకు ఈ చంద్రగ్రహణం మొదలైంది. ఇది అర్ధరాత్రి దాటి సోమవారం తెల్లవారుజామున 1 గంట 31 నిమిషాల వరకు కొనసాగుతుందని నిపుణులు తెలిపారు. సుమారు మూడున్నర గంటల పాటు ఈ గ్రహణం వీక్షించేందుకు అవకాశం ఉంది.దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఈ ఖగోళ అద్భుతాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. ముఖ్యంగా బ్లడ్ మూన్ దృశ్యంపై ప్రజల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. గ్రహణం ప్రారంభం నుంచి ముగిసే వరకు చంద్రుడి స్థితిలో మార్పులను గమనించవచ్చు.

మొదటి పేజీ తరువాయి

# 450 కి.మీ. ప్రయాణించిన పులి.. వయా ఆదిలాబాద్



ఛత్రపతి సంభాజీనగర్: మహారాష్ట్రలో మూడేళ్ల వయసున్న ఓ మగ పులి విదర్భ ప్రాంతంలోని యవత్మాల్ జిల్లా టిపేశ్వర్ నుంచి బయలుదేరి 450 కి.మీ.ల సుదూర ప్రయాణం తర్వాత.. ధారాశివ్ జిల్లాలో గల యెడ్శీ రామ్‌లింగ్ ఘాట్ అభయారణ్యం చేరుకొని కొత్త ఆవాసంలో స్థిరపడింది. 22.50 చ.కి.మీ.ల విస్తీర్ణమున్న ఈ అభయారణ్యంలో చిరుతలు, ఎలుగుబంట్లు, అడవి పందులు, జింకలు, దాదాపు వంద రకాల పక్షులు ఉన్నట్లు రేంజ్ అటవీ అధికారి అమోల్ ముండే తెలిపారు. తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా మీదుగా ప్రయాణించి కొత్తగా వచ్చి చేరిన పులికి సమీపంలోని శివాలయం పేరు మీద 'రామ్‌లింగ్' అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర అటవీశాఖ అమర్చిన కెమెరాల ఆధారంగా కొత్త పులి కదలికలను గుర్తించామన్నారు. ఈ పులిని విశాలంగా ఉండే సహ్యాద్రి అభయారణ్యానికి తరలించేందుకు డ్రోన్ల సహాయంతో తమ శాఖ చేపట్టిన ఆపరేషను ఫలించలేదని తెలిపారు.

# ట్రంప్‌పై నిరసన గళం




ఈ-కబురు :వాషింగ్టన్ డీసీ, సెప్టెంబరు 7: అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై స్వదేశంలో నిరసన గళం వెల్లువెత్తింది. దేశ రాజధాని నగర వీధుల్లో ఫెడరల్ దళాలను మోహరించడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం వాషింగ్టన్ డీసీలో అనేక వేల మంది రోడ్డెక్కారు. తక్షణమే నేషనల్ గార్డుల మోహరింపును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. నగరంలో నేరాలు పెచ్చుమీరుతున్నాయంటూ గత నెలలో ట్రంప్ వాషింగ్టన్ డీసీలో ఫెడరల్ దళాలను మోహరించారు. మెట్రోపాలిటన్ పోలీసు విభాగాన్ని కూడా నేరుగా ఫెడరల్ నియంత్రణలోకి తీసుకొచ్చారు. దీన్ని ఫెడరల్ ప్రభుత్వ అతిక్రమణ చర్యగా ప్రజాస్వామ్యవాదులు ఖండిస్తున్నారు. 'ట్రంప్ తక్షణమే వెళ్లిపోవాలి', 'డీసీకి స్వేచ్ఛ కల్పించాలి', 'నిరంకుశత్వాన్ని ప్రతిఘటించండి' తదితర పోస్టర్లను నిరసనకారులు ప్రదర్శించారు.

# గురుకులాల ఖ్యాతి దిగజారింది

ఈ-కబురు :హైదరాబాద్: ఉపాధ్యాయ దినోత్సవం నాడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదని, ముందు ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి దిగజారిందని హరీశ్ ఆరోపించారు. "కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరింది. విష జ్వరాలు, పాము, ఎలుక, కుక్క కాట్లు, కలుషితాహారంతో విద్యార్థులు ఆసుపత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అందులో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలివ్వని దుస్థితి. ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించాలి. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయి. గాడితప్పిన గురుకుల విద్యావ్యవస్థపై శ్రద్ధ వహించి, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# గోదారి భాగ్యం..!



## హైదరాబాద్ తాగునీటికి, మూసీ పునరుజ్జీవానికి 20 టీఎంసీలు

## రూ.7,360 కోట్ల వ్యయం.. రెండేళ్లలో పూర్తి

## నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఈకబురు,హైదరాబాద్: హైదరాబాద్ మహానగర దాహార్తిని తీర్చేందుకు మరో కీలక అడుగు పడనుంది. 2030వ సంవత్సరం నాటికి నగర తాగునీటి అవసరాలను తీర్చడానికి వీలుగా మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలను తీసుకువచ్చేందుకు ప్రతిపాదించిన గోదావరి ఫేజ్ 2, ఫేజ్ 3 ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. రూ.7,360 కోట్ల వ్యయం చేయనున్న ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మొత్తం 20 టీఎంసీల్లో 17.50 టీఎంసీలను తాగునీటి కోసం ఉపయోగించనుండగా మిగతా నీటిని మూసీ పునరుజ్జీవానికి వినియోగిస్తారు. ఈ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో చేపట్టనున్నారు. నిధుల్లో 60 శాతం(రూ.4416 కోట్లు) నిర్మాణ సంస్థలు వ్యయం చేయనుండగా.. మిగిలిన 40 శాతం (రూ.2,944 కోట్లు) జలమండలి సమకూర్చనుంది. ఈ మొత్తాన్ని జలమండలి హడ్కో రుణంగా తీసుకుంటోంది. నిర్మాణంతో పాటు పదేళ్లు నిర్మాణ సంస్థే ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు చేపడుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌కు రోజుకు 550 మిలియన్ గ్యాలన్ల(ఎంజీడీ) తాగునీరు సరఫరా అవుతుండగా గోదావరి ఫేజ్ 2, 3లతో మరో 307 ఎంజీడీలు అందుబాటులోకి రానున్నాయి.

ప్రాజెక్టు ప్రత్యేకతలు ఇవి

తొలుత మల్లన్నసాగర్ నుంచి 3000 ఎంఎం డయామీటర్‌తో ఉన్న రెండు సమాంతర ఎంఎస్ పైపులైన్లతో 20 టీఎంసీల నీటిని ఘన్‌పూర్‌కు తరలిస్తారు. ఇక్కడ 15 టీఎంసీల నీటిని శుద్ధి చేయనున్నారు. ఇందుకోసం ఘన్‌పూర్ వద్ద 1170 ఎంఎల్‌డీల నీటిని శుద్ధి చేసే భారీ నీటి శుద్ధి ప్లాంట్ (డబ్ల్యూటీపీ) ఏర్పాటు చేస్తారు. ఘన్‌పూర్‌వద్ద పంపుహౌస్‌లు, రిజర్వాయర్‌లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, సబ్‌స్టేషన్లు నిర్మిస్తారు. రెండో కాంపొనెంట్‌లో భాగంగా 2400 ఎంఎం డయా ఎంఎస్ పైపులైన్ ద్వారా ఘన్‌పూర్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుంచి ముత్తంగి జంక్షన్ వరకు శుద్ధిచేసిన నీటిని తరలిస్తారు. ఇప్పటికే ఉన్న 3000 ఎంఎం డయామీటర్ పైపులైన్‌కు అనుసంధానం చేసి పశ్చిమ ప్రాంతానికి నీరు సరఫరా చేస్తారు. మరో 5 టీఎంసీలను ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు తరలిస్తారు. ఘన్‌పూర్ నుంచి ఉస్మాన్‌సాగర్ వరకు 2200 ఎంఎం డయా ఎంఎస్ పైపులైన్ ద్వారా 5 టీఎంసీల శుద్ధి చేయని జలాలను తరలిస్తారు. ఉస్మాన్‌సాగర్ వద్ద 120 ఎంఎల్‌డీల సామర్థ్యంతో.., హిమాయత్‌సాగర్ వద్ద 70 ఎంఎల్‌డీల సామర్థ్యంతో నీటిశుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. ఇక్కడ శుద్ధి చేసిన నీటిని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ దిగువ ప్రాంతాలకు సరఫరా చేస్తారు. శుద్ధి చేయని 2.5 టీఎంసీల నీటిని మూసీ పునరుజ్జీవానికి ఉపయోగిస్తారు.

# మరో కుంపటి?

ఈ-కబురు,లాటిన్ అమెరికాలో మళ్లీ అలజడి రేగుతోంది. డ్రగ్ కార్టెల్స్‌పై యుద్ధం పేరుతో వెనెజువెలా సమీపంలోని కరీబియన్ జలాల్లో యుద్ధ నౌకలు, సైనికులను అమెరికా మోహరిస్తోంది. ప్రభుత్వం నుంచి లాటిన్ అమెరికా భూభాగాలపై దాడులకు ఎటువంటి సంకేతాలు లేనప్పటికీ వేల మంది సైన్యాన్ని మోహరించడం అనుమానాలకు తావిస్తోంది. వెనెజువెలాపై అమెరికా దాడి చేసే అవకాశం లేదని పరిశీలకులు అంటున్నా.. ఇటీవల డ్రగ్ కార్టెల్ నౌకపై అమెరికా దాడి చేయడం ఉద్రిక్తతలకు కారణమైంది.

చమురే లక్ష్యం..

లాటిన్ అమెరికాలో పంటి కింద రాయిలా మారిన వెనెజువెలాను నయానో భయానో లొంగదీసుకుని, చమురును గుప్పిట పట్టాలన్నది అమెరికా లక్ష్యం. అందుకోసం హ్యూగో చావెజ్ వెనెజువెలా అధినేతగా ఉన్నప్పటి నుంచి ప్రయత్నిస్తూనే ఉంది. తాజాగా ట్రంప్ అధికారంలోకి వచ్చాక మరోసారి ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత అధినేత మదురోను పదవీచ్యుతుడినో చేసో.. అవసరమైతే ఆయనను అడ్డు తొలగించుకునో.. నమ్మకస్తుడైన నేతను వెనెజువెలా పీఠంపై కూర్చోబెట్టాలని అమెరికా శతధా ప్రయత్నిస్తోందన్నది బహిరంగ రహస్యం. లాటిన్ అమెరికాలోని మాదక ద్రవ్యాల ముఠాలు తమ దేశంలోకి పెద్ద ఎత్తున డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ.. అమెరికా యువతను మృత్యు కుహరంలోకి నెట్టేస్తున్నాయన్నది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదన. ఇదే సమస్య అయితే.. అలాంటి ముఠాలను తాము నియంత్రిస్తామని, సమస్య పరిష్కారానికి చర్చలకు రావాలని మదురో విజ్ఞప్తి చేశారు. అయితే దానిని అమెరికా పట్టించుకోవడంలేదు. జనవరిలో అమెరికా అధ్యక్ష పీఠం అధిరోహించినప్పటి నుంచి మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న లాటిన్ అమెరికా దేశాలపై ట్రంప్ కఠిన వైఖరిని అవలంబిస్తున్నారు. వెనెజువెలా నుంచి వస్తున్న డ్రగ్స్ వెనుక ఆ దేశాధ్యక్షుడు మదురో ఉన్నాడని ఆయన విమర్శించారు. ఆయన జాడను తెలిపితే ఏకంగా 50 మిలియన్ డాలర్లను (రూ.430 కోట్లు) ఇస్తామంటూ శ్వేతసౌధం ప్రకటించింది. ఈ క్రమంలోనే తాజాగా వెనెజువెలా నుంచి వస్తున్న ఓ నౌకపై కరీబియన్ సముద్రంలో అమెరికా దాడి జరిపింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి బదులుగా అమెరికా యుద్ధ నౌకలకు చాలా దగ్గరగా మదురో.. తన యుద్ధ విమానాలను ఎగురవేశారు. ఇది ట్రంప్‌కు మింగుడుపడలేదు.. వెంటనే మొత్తం 8 వార్‌షిప్‌లను దక్షిణ కరీబియన్‌కు పంపారు. యూఎస్ఎస్ శాన్ ఆంటోనియో, యూఎస్ఎస్ ఇవో జిమా, యూఎస్ఎస్ ఫోర్ట్ లాడర్‌డేల్ నౌకలు 4,500 మంది సైనికులతో కరీబియన్ సముద్రంలోకి వెళ్లాయి. శుక్రవారం రాత్రి 10 ఎఫ్-35 ఫైటర్ జెట్‌లను ప్యూర్టోరికోలో అమెరికా మోహరించింది. పెద్ద సంఖ్యలో పీ-8 నిఘా విమానాలను రంగంలోకి దించింది.

చిన్న దేశం

అమెరికాతో పోలిస్తే వెనెజువెలా చిన్న దేశం. దాదాపు 3.15 కోట్ల మంది జనాభా ఉంటారు. 1.23 లక్షల మంది సైన్యం ఉంది. 229 యుద్ధ విమానాలు, 30 ఫైటర్ జెట్లు ఉన్నాయి. ప్రపంచంలో అత్యధిక ఆయుధ సంపద కలిగిన అమెరికా వద్ద మొత్తం 13,000 విమానాలున్నాయి. చైనా, రష్యాతో సన్నిహిత సంబంధాలున్నా.. భౌగోళికంగా దూరంగా ఉండటంతో అవి ఎంతవరకు వెనెజువెలాను ఆదుకుంటాయో చెప్పలేని పరిస్థితి.

అపార చమురు నిల్వలు

ప్రపంచంలోనే అత్యధికంగా చమురు నిల్వలు కలిగిన దేశం వెనెజువెలా. 2021 నాటికి ఈ దేశంలో 48వేల మిలియన్ టన్నుల చమురును గుర్తించారు. ఇవి సౌదీలో నిల్వల కంటే అధికం. ప్రపంచ నిల్వల్లో 17శాతానికి సమానం. కానీ ప్రపంచ చమురు వ్యాపారంలో ఈ దేశం వాటా కేవలం 0.8శాతమే. అమెరికా, ఐరోపా దేశాలు ఆంక్షలు విధించడంతో దీని ఆదాయం పడిపోయి ఒకానొక సమయంలో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంది. ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు వెనెజువెలాలో చమురు రిజర్వులను స్వాధీనం చేసుకోవాలనే కోరికను బయటపెట్టారు. మదురో సర్కారును కూల్చేందుకు ప్రయత్నించారు. 2023లో ఉత్తర కరోలినా రిపబ్లికన్ పార్టీ సభలో ప్రసంగిస్తూ.. 'నేను గతంలో పదవిని వీడే సమయానికి వెనెజువెలా కుప్పకూలడానికి సిద్ధంగా ఉంది. మేము దానిని ఆక్రమించుకునేవాళ్లం. దాని చమురు మొత్తాన్ని తీసుకునేవాళ్లం. ఇప్పుడు దాని నుంచే చమురు కొంటున్నాం' అని పేర్కొన్నారు.



# శరన్నవరాత్రుల నిర్వహణకు సాంకేతిక దన్ను!



ఈకబురు,అమరావతి: దసరా సందర్భంగా విజయవాడ కనక దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే శరన్నవరాత్రి వేడుకల్లో ఈసారి ఆధునిక సాంకేతికతను పెద్దఎత్తున వినియోగించేలా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఆలయంలో జరిగిన ఉత్సవ నిర్వహణ కమిటీ సమావేశంలోనూ.. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ వీటిపై అధికారులకు ఆదేశాలిచ్చారు. దసరా ఉత్సవాల్లో కీలక ఘట్టం క్యూలైన్లలో భక్తుల నియంత్రణే. భక్తులు వినాయక ఆలయం వద్ద క్యూలైన్లలోకి ప్రవేశించే మార్గం, ఘాట్‌రోడ్డు వద్ద.. ప్రత్యేక మెటల్ డిటెక్టర్ల మాదిరిగా ఏఐతో అనుసంధానించిన పరికరాలను అమర్చనున్నారు. క్యూలైన్లలో రద్దీ ఎలా ఉందో ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. కొండ దిగువ నుంచి పైకి వచ్చి దర్శించుకునేందుకు ఎంత సమయం పడుతోందో పక్కాగా ఏఐతో లెక్కించి మైక్‌లలో ప్రకటిస్తారు. ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డుల్లోనూ ప్రదర్శిస్తారు.

హెడ్‌కౌంట్ కెమెరాలు, డేటా ఎనాలసిస్..

ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రిలోగా ఎందరు భక్తులు వచ్చి దర్శించుకున్నారనేది ఏటా అంచనావేసి చెబుతుంటారు. ఈ సారి డేటా ఎనాలసిస్‌తో పక్కాగా ఎందరు భక్తులు దర్శించుకున్నారనేది లెక్కించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అధునాతన హెడ్‌కౌంట్ కెమెరాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. వాటి ద్వారా నేరుగా క్యూలైన్లలోకి వచ్చే ప్రతి భక్తుడి లెక్క ఎప్పటికప్పుడు డ్యాష్‌బోర్డ్‌కు చేరుతుంది. అన్నప్రసాదం ఎందరు తిన్నారు? ఏ టిక్కెట్లు ఎన్ని అమ్ముడయ్యాయి? ఎందరు భక్తులు తలనీలాలు సమర్పించారు? ఈ లెక్కలు కూడా ఎప్పటికప్పుడు డ్యాష్‌బోర్డ్‌లోకి వెళతాయి. కలెక్టర్, పోలీసు కమిషనర్, దుర్గ గుడి ఈవో, ఏఈవోలు నేరుగా డ్యాష్‌బోర్డ్ ద్వారా వీటిని పర్యవేక్షిస్తారు.

చిన్నారులకు రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) చేతి బ్యాండ్‌లను వేస్తారు. ఒకవేళ వాళ్లు తప్పిపోయినా.. వాటి ద్వారా తేలికగా కనిపెట్టేయవచ్చు.

ఇంద్రకీలాద్రి పరిసర ప్రాంతాలు, స్నాన ఘాట్లు, పార్కింగ్ ప్రదేశాలు సహా భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలన్నింటినీ డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తారు. ఇవన్నీ కమాండ్ కంట్రోల్ రూంతో అనుసంధానమై ఉంటాయి.

భక్తుల అభిప్రాయాల సేకరణదసరా ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణకు సంబంధించి భక్తుల నుంచి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అభిప్రాయాలను సేకరిస్తారు. ఐవీఆర్ఎస్ ద్వారానూ తెలుసుకుంటారు. భక్తుల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపడతారు.

# ట్రిపుల్ ఆర్' ఎలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వమే మారాలేమో: రాజగోపాల్‌రెడ్డి



ఈకబురు,సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర భాగం) రైతులు తమకు న్యాయం చేయాలంటూ తొక్కని గడప లేదని, గల్లీ నుంచి దిల్లీ వరకు పెద్దలను కలిసినా ప్రయోజనం లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఓ పరిశ్రమ యాజమాన్యం కోసం భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో ఎలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ఇప్పుడు దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగానిదీ మారాలని, ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమోనని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంలో భూనిర్వాసితులతో ఎమ్మెల్యే ఆదివారం సమావేశమై మాట్లాడారు. 'నాకు అన్యాయం జరిగినా ఊరుకున్నా. కానీ, మీకు జరిగితే ఎంత దూరమైనా వెళ్తా. అవసరమైతే 'ట్రిపుల్ ఆర్' రద్దయినా సరే... అన్యాయం జరగనివ్వను. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తేనే సమస్య పరిష్కారమవుతుంది. అధికార పార్టీ ఎమ్మెల్యేనైనా.. అన్యాయం జరిగితే మీ కోసం ప్రభుత్వంతో పోరాడటానికి సిద్ధం. పదవి ఇచ్చినా... చప్పుడు చేయకుండా కూర్చోను. నా ప్రాంత ప్రజలే ముఖ్యమని సీఎంకు చెబుతా. మీ నమ్మకాన్ని వమ్ము చేయను. 'ట్రిపుల్ ఆర్'లో మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువగా భూములు కోల్పోతున్నారు. నాకు తెలియకుండానే, నాతో చర్చించకుండానే దీన్ని నిర్ణయించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. అవసరమైతే కేంద్ర మంత్రులను కలుస్తాను' అని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

# వినియోగం వృద్ధితో అధిక ఆదాయం

జీఎస్‌టీ సంస్కరణలపై ఆర్థిక మంత్రి సీతారామన్ స్పందన

న్యూఢిల్లీ: జీఎస్‌టీ ఇటీవలి సంస్కరణలతో వినియోగం పుంజుకుని, మెరుగైన ఆదాయానికి బాటలు వేస్తుందన్న ఆశాభావాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యక్తం చేశారు. తద్వారా జీఎస్‌టీ రేట్ల క్రమబద్ధీకరణతో ఏర్పడే రూ.48,000 ఆదాయ లోటు భర్తీ అవుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. జీడీపీ వృద్ధికి బలాన్నిస్తుందన్నారు. మొదటి త్రైమాసికంలో (జూన్ క్వార్టర్) బలమైన వృద్ధి రేటు నమోదు కావడం, చరిత్రాత్మక జీఎస్‌టీ సంస్కరణలతో.. పూర్తి ఆర్థిక సంవత్సరానికి 6.3–6.8 శాతం అంచనాలను అధిగమిస్తామని ప్రకటించారు.జీఎస్‌టీలో 12%, 28% జీఎస్‌టీ శ్లాబులను ఎత్తివేస్తూ.. అందులోని మెజారిటీ ఉత్పత్తులను 5, 18 శాతం శ్లాబుల్లోకి మార్చుతూ గత వారం జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశం నిర్ణయించడం తెలిసిందే. దీన్ని ప్రజా సంస్కరణగా మంత్రి సీతారామన్ అభివర్ణించారు. దీనివల్ల ప్రతి కుటుంబానికీ ప్రయోజనం దక్కుతుందన్నారు. రేట్ల



తగ్గింపు ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ కావడాన్ని తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్టు మంత్రి చెప్పారు. ఇప్పటికే కార్ల తయారీదారులు, బీమా కంపెనీలు, పాదరక్షల వంటి కొన్ని పరిశ్రమలు రేట్ల తగ్గింపును ప్రకటించడాన్ని గుర్తు చేశారు. 'రూపాయి'ని నిస్తున్నాం.. కరెన్సీ మారకం విలువలను ప్రభుత్వం గమనిస్తున్నట్టు మంత్రి సీతారామన్ తెలిపారు. 'డాలర్‌తో రూపాయి ఎక్కువ విలువను కోల్పోయింది. ఇతర కరెన్సీలతో కాదు' అని స్పష్టం చేశారు. భారత్‌పై అమెరికా పెద్ద మొత్తంలో టారిఫ్‌లు విధించడం, భారత క్యాపిటల్ మార్కెట్లలో విదేశీ ఇన్వెస్టర్ల వరుస అమ్మకాలతో డాలర్‌తో రూపాయి విలువ 88.38 కనిష్ట స్థాయికి పడిపోవడం తెలిసిందే. ప్రధాని చొరవ.. ఆర్థిక మంత్రి కసరత్తు 'ఒక్కసారి జీఎస్‌టీ సంగతి చూడండి' ప్రధాని మోదీ చేసిన సూచన ఆధారంగానే ఈ భారీ కసరత్తుకు పూనుకున్నట్టు మంత్రి సీతారామన్ స్వయంగా వెల్లడించారు. "గత జీఎస్‌టీ కౌన్సిల్ భేటీకి ముందు (2024 డిసెంబర్‌లో) ప్రధాని నాకు కాల్ చేశారు. 'ఒకసారి జీఎస్‌టీ విధానంపై దృష్టి పెట్టండి. రేట్ల పరంగా ఎందుకంత అయోమయం? వ్యాపారాలకు సులభతరంగా మార్చండి' అని చెప్పారు. ఆ తర్వాత బడ్జెట్(2025–26)లో ఆదాయపన్ను ఉపశమన చర్యలపై చర్చల సమయంలోనూ.. 'జీఎస్‌టీపై మీరు పనిచేస్తున్నారు కదా?' అంటూ ప్రధాని మళ్లీ గుర్తు చేశారు. జీఎస్ టీ అమల్లోకి వచ్చి ఎనిమిదేళ్లు ముగిసిన నేపథ్యంలో సమగ్ర సమీక్ష అవసరమని భావించాం. వ్యాపారులు, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమల కోణం నుంచి చూశాం" అని మంత్రి సీతారామన్ చెప్పారు.

# రూ.2.4 లక్షల వరకు తగ్గనున్న హ్యుందాయ్ కార్ల ధరలు




దిల్లీ: జీఎస్‌టీ రేట్ల కోత ప్రయోజనాలను వినియోగదారులకు అందించడంలో భాగంగా తమ మొత్తం వాహన శ్రేణి ధరలను రూ.2.4 లక్షల వరకు తగ్గిస్తున్నట్లు హ్యుందాయ్ మోటార్ ఇండియా ఆదివారం ప్రకటించింది. కొత్త ధరలు ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్నాయి. వెర్నా మోడల్ ధర రూ.60,640 తగ్గనుండగా, ప్రీమియం ఎస్‌యూవీ టక్సన్ ధర రూ.2.4 లక్షల వరకు చౌక కానుందని కంపెనీ తెలిపింది. జీఎస్‌టీ రేట్ల కోత నిర్ణయం.. వాహన పరిశ్రమకు ఊతమివ్వడమే కాకుండా కోట్ల మంది కొనుగోలుదార్లను వ్యక్తిగత వాహనాలకు చేరువ చేస్తుందని హ్యుందాయ్ ఇండియా ఎండీ అన్‌సూ కిమ్ తెలిపారు.టాటా మోటార్స్ వాణిజ్య వాహనాలు రూ.4.65 లక్షల వరకు చౌక

జీఎస్‌టీ రేట్లు తగ్గడంతో తమ మొత్తం వాణిజ్య వాహన శ్రేణి ధరలను రూ.30,000 నుంచి రూ.4.65 లక్షల మేర తగ్గిస్తున్నట్లు టాటా మోటార్స్ వెల్లడించింది. సవరించిన ధరలు ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్నాయి. కంపెనీ ఇప్పటికే ప్రయాణికుల కార్ల ధరలను రూ.1.55 లక్షల వరకు తగ్గిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

యెజ్డీ, జావా బైకులు రాణిస్తాయ్

జీఎస్‌టీ సంస్కరణలతో దిగ్గజ మోటార్‌సైకిల్ బ్రాండ్‌లు యెజ్డీ, జావా రాణిస్తాయని క్లాసిక్ లెజెండ్స్ సహవ్యవస్థాపకులు అనుపమ్ తరేజా, బొమన్ ఇరానీ వెల్లడించారు. ప్రస్తుతం ఈ రెండు బ్రాండ్‌ల బైకుల ఎక్స్‌షోరూం ధరలు రూ.1.72 2.35 లక్షల శ్రేణిలో ఉన్నాయి.కొత్త జీఎస్‌టీ రేట్లు అమల్లోకి వస్తే, ఈ రెండు బ్రాండ్‌ల బైకుల ధరలు రూ.2 లక్షల కంటే దిగువకు రానున్నాయి.

# దేశ, విదేశీ గణాంకాలు కీలకం



ద్రవ్యోల్బణం, విదేశీ పెట్టుబడులపై కన్ను
ప్రపంచ మార్కెట్ల పరిస్థితులకూ ప్రాధాన్యం
ఈ వారం దేశీ మార్కెట్ల ట్రెండ్‌పై అంచనాలు

ప్రధానంగా దేశ, విదేశీ ద్రవ్యోల్బణ గణాంకాలు ఈ వారం దేశీ స్టాక్ మార్కెట్లకు కీలకంగా నిలవనున్నాయి. వీటికితోడు జీఎస్‌టీ సంస్కరణల ప్రభావం, యూఎస్‌తో వాణిజ్య పరిస్థితులు తదితరాలు సైతం ప్రభావం చూపనున్నట్లు మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. యూఎస్ అదనపు టారిఫ్‌ల అమలు ప్రతికూల ప్రభావాన్ని చూపగా.. జీఎస్‌టీ సంస్కరణలు జోష్‌నివ్వడంతో గత వారం ఆటుపోట్ల మధ్య మార్కెట్లు 1 శాతంపైగా బలపడ్డాయి. వివరాలు చూద్దాం..

వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ) సంస్కరణలకు గత వారం తెరతీయడంతో పలు రంగాలకు లబ్ది చేకూరనున్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. దీంతో ఇటీవల మందగించిన ఆటో రంగంతోపాటు.. ఎఫ్ఎంసీజీ, ఆతిథ్యం, వినియోగ, ఫుట్‌వేర్ తదితర రంగాలు పుంజుకోనున్నట్లు పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫలితంగా దేశీ స్టాక్ మార్కెట్లకు సైతం జోష్ వచ్చినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. కాగా.. ఈ వారం దేశ, విదేశీ ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనున్నాయి. ఆగస్ట్ నెలకు వినియోగ ధరల ద్రవ్యోల్బణ(సీపీఐ) వివరాలు శుక్రవారం(12న) వెలువడనున్నాయి. జూలైలో రిటైల్ ధరల రేటు(సీపీఐ) వరుసగా 9వ నెలలోనూ వెనకడుగు వేసింది. 2.1 శాతం నుంచి 1.55 శాతానికి తగ్గింది.

చైనా వాణిజ్య మిగులు..

ఆగస్ట్ నెలకు చైనా వాణిజ్య గణాంకాలు నేడు(8న) వెల్లడికానున్నాయి. జూలై చైనా వాణిజ్య మిగులు 98.24 బిలియన్ డాలర్లను తాకింది. దిగుమతులను మించుతూ ఎగుమతులు భారీగా పెరిగిపోవడం మిగులుకు దారి చూపే సంగతి తెలిసిందే. ఇక ఆగస్ట్ సీపీఐ వివరాలు బుధవారం(10న) వెలువడనున్నాయి. జూలైలో సీపీఐ 0.1 శాతం పెరిగింది.

ఇతర అంశాలు

యూఎస్ వాణిజ్య టారిఫ్‌లు, ప్రపంచ స్టాక్ మార్కెట్లలో నెలకొనే పరిస్థితులు, విదేశీ ఇన్వెస్టర్ల తీరు, ముడిచమురు ధరలు, ఆరు ప్రపంచ కరెన్సీలతో మారకంలో డాలరు కదలికలు వంటి అంశాలు సైతం దేశీయంగా సెంటిమెంటుకు కీలకంగా నిలవనున్నట్లు మార్కెట్ నిపుణులు వివరించారు. యూఎస్ గణాంకాలకుతోడు భారత్‌తో వాణిజ్య టారిఫ్‌లపై వార్తలు ఇన్వెస్టర్లను ప్రభావితం చేయనున్నట్లు రెలిగేర్ బ్రోకింగ్ రీసెర్చ్ ఎస్‌వీపీ అజిత్ మిశ్రా పేర్కొన్నారు. అయితే ఇన్వెస్టర్లు వినియోగ ఆధారిత, పెట్టుబడి వ్యయాలకు సంబంధించిన రంగాలవైపు దృష్టిసారించే వీలున్నట్లు స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ ప్రవేశ్ గౌర్ తెలియజేశారు.

మార్కెట్లలో అప్రమత్తత కనిపించనున్నట్లు పేర్కొన్నారు. అటు యూఎస్ టారిఫ్‌ల అమలు, ఇటు జీఎస్‌టీ సంస్కరణల నేపథ్యంలో ఈ వారం దేశీ స్టాక్ మార్కెట్లకు కీలకంగా నిలవనున్నట్లు మార్టస్ ట్రస్ట్ గ్రూప్ డైరెక్టర్ పునీత్ సింఘానియా అభిప్రాయపడ్డారు. కాగా.. ఈ వారం ద్రవ్యోల్బణ గణాంకాలేకాకుండా ఈసీబీ వడ్డీ పాలసీ సమీక్ష, జపాన్ రెండో త్రైమాసిక(ఏప్రిల్-జూన్) జీడీపీ వివరాలు వెల్లడికానున్నట్లు మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వెల్త్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్ హెడ్ సిద్ధార్థ ఖేమ్కా వెల్లడించారు.

యూఎస్ నిరుద్యోగిత

యూఎస్ నిరుద్యోగ గణాంకాలు ఆగస్ట్ చివరి వారంలో 8,000 పెరిగి 2,37,000కు చేరాయి. వెరసి నిరుద్యోగ లబ్ది దరఖాస్తులు జూన్ తదుపరి అధికంగా నమోదయ్యాయి. గత నెలలో ప్రయివేట్ రంగ ఉపాధి 54,000 పుంజుకోగా.. జూలైలో వాణిజ్య లోటు దాదాపు 33 శాతం పెరిగి 78 బిలియన్ డాలర్లను దాటింది. జూలైలో కోవిడ్-19 తదుపరి గరిష్టస్థాయిలో నిరుద్యోగిత నమోదైంది. ట్రంప్ వాణిజ్య టారిఫ్‌లు, తదితర అంశాలు ఉపాధిని దెబ్బతీసినట్లు ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. దీంతో ఫెడరల్ రిజర్వ్ ఈ నెల 16-17 తేదీలలో చేపట్టనున్న పాలసీ సమీక్షలో వడ్డీ రేట్ల కోతకు మొగ్గు చూపవచ్చన్న అంచనాలు బలపడ్డాయి. ఈ బాటలో ఆగస్ట్ నెలకు యూఎస్ ఉత్పత్తిదారుల ధరల ఇండెక్స్ 10న వెల్లడికానుంది. జూలైలో ఇది 0.9% బలపడింది. గత నెల ద్రవ్యోల్బణ వివరాలు 11న వెల్లడికానున్నాయి. జూలైలో కీలక ద్రవ్యోల్బణం వార్షికంగా 2.7% పెరిగింది.

గత వారమిలా..

ప్రధానంగా జీఎస్‌టీ సంస్కరణలు ఆకట్టుకోవడంతో గత వారం దేశీ స్టాక్ మార్కెట్లు బౌన్స్‌బ్యాక్‌ను సాధించాయి. దీంతో యూఎస్ ప్రెసిండెట్ ట్రంప్ విధించిన 25 శాతం అదనపు సుంకాలు సైతం అమల్లోకి వచ్చిన ప్రతికూల వార్తలను అధిగమిస్తూ మార్కెట్లు నికరంగా లాభపడ్డాయి. గత వారం బీఎస్ఈ సెన్సెక్స్ 901 పాయింట్లు(1.1 శాతం) బలపడి 80,711 వద్ద నిలిచింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 314 పాయింట్లు(1.3 శాతం) ఎగసి 24,741 వద్ద స్థిరపడింది. అయితే బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు నామమాత్రంగానే లాభపడటం గమనార్హం!

# ఓయో కార్పొరేట్.. ప్రిజం

దిల్లీ: ఓయో తమ మాతృసంస్థ ఒరావెల్ స్టేస్ పేరును ప్రిజంగా మార్చినట్లు ప్రకటించింది. ఒరావెల్ స్టేస్ తన కొత్త కార్పొరేట్ గుర్తింపులో భాగంగా ప్రిజం లైఫ్ (సంక్షిప్తంగా ప్రిజం)గా మార్చినట్లు బోర్డు చైర్మన్, వ్యవస్థాపకుడు రితేశ్ అగర్వాల్ వాటాదార్లకు రాసిన లేఖలో పేర్కొన్నారు. గ్రూప్ ఆధ్వర్యంలోని విభిన్న వ్యాపారాలన్నింటికీ గొడుగులా ప్రిజం పని చేస్తుందని తెలిపారు. 'మేము మరింత సమర్థంగా పని చేయడానికి, మేము ఎవరో స్పష్టంగా తెలియజేయడానికి ఇది సహాయపడుతుంది. మా విభిన్న బ్రాండ్లను ఇది కలుపుతుంద'ని రితేశ్ వివరించారు. 2012లో ఓయోను ప్రారంభించారు. ఇప్పటివరకు 35కు పైగా దేశాల్లో 10 కోట్ల మందికి పైగా ఖాతాదార్లకు సేవలు అందించినట్లు సంస్థ తెలిపింది. ఈ గ్రూప్ పోర్ట్‌ఫోలియోలో ఓయో, మోటెల్ 6, టౌన్‌హౌస్, సండే, పాలెట్ వంటి బ్రాండ్లు ఉన్నాయి. వెకేషన్ హోమ్ విభాగంలో బెల్విల్లా, డాన్‌సెంటర్, చెక్‌మైగెస్ట్, స్టూడియో ప్రెస్టీజ్ వంటి బ్రాండ్లను నిర్వహిస్తోంది. ఎక్స్‌టెండెడ్ స్టే విభాగంలో స్టూడియో 6ను నిర్వహిస్తోంది. అమెరికాలో జీ6 హాస్పిటాలిటీ నుంచి దీన్ని కొనుగోలు చేసింది.


# ఐఫోన్ 17 వివరాలు లీక్!.. ధర ఎంతంటే?

యాపిల్ కంపెనీ తన 'అవే డ్రాపింగ్' ఈవెంట్‌ను మంగళవారం (సెప్టెంబర్ 9) నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐఫోన్ 17 సిరీస్, యాపిల్ వాచ్ కొత్త వెర్షన్‌లు, అప్డేటెడ్ ఎయిర్‌పాడ్‌లతో పాటు.. వివిధ రకాల యాక్సెసరీస్ కూడా ఆవిష్కరించనుంది. యాపిల్ త్వరలో నిర్వహించనున్న ఈవెంట్‌లో.. ఐఫోన్ 17 ప్రో మాక్స్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ఎయిర్, బేసిక్ ఐఫోన్ 17 అనే నాలుగు వేరియంట్‌లను విడుదల చేయనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి, థర్మల్ కెమెరా ఇమేజ్ లాగా స్టైల్ చేసిన లోగో షేర్ చేశారు. కంపెనీ రాబోయే కొత్త ఐఫోన్ గురించి అధికారికంగా వెల్లడించకపోయినా.. కొన్ని వివరాలు లీక్ అయ్యాయి. చాలా సంవత్సరాల తరువాత.. యాపిల్ కంపెనీ మొదటిసారి అప్డేటెడ్ ఐఫోన్‌ను లాంచ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇది మునుపటి ఐఫోన్ కంటే 5.5 మిల్లీమీటర్లు సన్నగా ఉండే అవకాశం ఉంది. ఇది ఇటీవల విడుదలైన శామ్‌సంగ్ గెలాక్సీ S25 ఎడ్జ్ కంటే కూడా సన్నగా ఉంటుందని బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. USB-C పోర్ట్, ప్రోమోషన్ సపోర్ట్, 6.6 ఇంచెస్ స్క్రీన్ కూడా ఉండనున్నాయి. కెమెరా సెటప్ కూడా అద్భుతంగా ఉంటుంది.

విడుదలకు సిద్దమవుతున్న యాపిల్ ఐఫోన్ 17 సిరీస్ రెండు కొత్త రంగుల్లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఇది ఇప్పటికే అందుబాటులో ఉన్న ఐఫోన్ 16 సిరీస్ రంగుల కంటే కూడా ఆకర్షణీయంగా ఉంటుందని తెలుస్తోంది. ఇందులో 5000 mAh బ్యాటరీ ఉండే అవకాశం ఉంది. ఈ ఫోన్ ధరలు రూ. 89,900 నుంచి రూ. 1.64 లక్షల మధ్య ఉంటుందని సమాచారం. ఐఫోన్ 17 సిరీస్ లాంచ్ సమయంలో ధరలు అధికారికంగా వెల్లడవుతాయి



# ఆ రోజే మాస్ జాతర?



రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'మాస్ జాతర'. 'ధమాకా' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత హీరో రవితేజ, హీరోయిన్ శ్రీలీల జోడీగా నటిస్తున్న చిత్రం ఇది. రవితేజ కెరీర్‌లోని ఈ 75వ సినిమాకు భాను బోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో రైల్వే పోలీస్ లక్ష్మణ్ భేరి పాత్ర చేస్తున్నారు రవితేజ. విలన్‌గా నవీన్ చంద్ర కనిపిస్తారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది.ప్రస్తుతం హైదరాబాద్‌లో రవితేజ – శ్రీలీల కాంబినేషన్‌లో కొన్ని సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారట. అలాగే ఈ ఇద్దరూ పాల్గొనగా ఓ పాట చిత్రీకరణను కూడా ప్లాన్ చేశారని టాక్. కాగా, ఆగస్టు 27న ఈ సినిమాను విడుదల చేయాలనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల కుదరలేదు. ఫైనల్లీ 'మాస్ జాతర' అక్టోబరు 31న విడుదల కానుందని, ఈ దిశగా యూనిట్ సన్నాహాలు చేస్తోందనే టాక్ వినిపిస్తోంది. మరి... వార్తల్లో ఉన్నట్లుగా ఆ రోజే వెండితెరపై మాస్ జాతర కనిపిస్తుందా? వేచి చూడాల్సిందే.

# తెలుసు కదా.. బై బై!



తెలుసు కదా' యూనిట్‌కు బై బై చెప్పారు రాశీ ఖన్నా. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'. ఈ చిత్రంలో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. స్టైలిస్ట్ నీరజ కోన దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా అక్టోబరు 17న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమాలోని తన పాత్ర షూట్‌ను పూర్తి చేశారు రాశీ ఖన్నా. ఈ సందర్భంగా 'తెలుసు కదా' సినిమా ప్రయాణం గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ –"కెమెరాలు ఆగి పోయిన తర్వాత కూడా మర్చి పోలేని కథలు ఉంటాయి. 'తెలుసు కదా' అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలు కలగలిసిన ప్రయాణం ఇది. ఇందులో నాతో పాటు నడిచిన చిత్రయూనిట్ అందరికీ కృతజ్ఞతలు. మేము సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజు కోసం ఎదురు చూస్తున్నాను. ఇది మీకు ఒక గొప్ప రైడ్‌లా ఉంటుంది" అని పేర్కొన్నారు.

# ఉత్తమ దర్శకురాలు అనుపర్ణా రాయ్




న్యూఢిల్లీ: భారత యువ దర్శకురాలు అనుపర్ణ రాయ్ ప్రతిభ అంతర్జాతీయ వేదికపై తళుకులీనింది. 'సాంగ్స్ ఆఫ్ ఫర్గాటెన్ ట్రీస్' చిత్రానికి ప్రఖ్యాత వెనిస్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆమెకు ఉత్తమ దర్శకురాలి అవార్డు దక్కింది. అరంగేట్రం, నవతరం ప్రతిభ, స్థానిక సొబగులు, కొత్తతరహా అంశాల కలబోత అయిన అంతర్జాతీయ 'ఒరిజోంటీ' విభాగంలో అనుపర్ణ ఈ గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. తొలి సినిమాకే ఈ పురస్కారం దక్కడం విశేషం. ఒరిజోంటీ కేటగిరీలో ఒక భారతీయ డైరెక్టర్‌కు అవార్డు దక్కడమూ ఇదే తొలిసారి!

**అణగారిన మహిళలకే అంకితం**

82వ వెనిస్ అవార్డు ప్రదానోత్సవంలో ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ చేతుల మీదుగా అనుపర్ణ అవార్డును స్వీకరించారు. ఈ అవార్డును గొంతుక లేని, నిర్లక్ష్యానికి గురైన మహిళలకు అంకితమిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. "నా విజయం మహిళా గొంతుకలకు బలాన్నిస్తుంది. అణచివేతకు గురైన మహిళల గాథలను గట్టిగా వినిపిస్తుంది" అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముంబైకి వలసవచ్చిన ఇద్దరు మహిళల ఆటుపోట్లను 'సాంగ్స్ ఆఫ్ ఫర్గాటెన్ ట్రీస్'' కళ్లకు కట్టింది. 'గోల్డెన్ లయన్' పేరిట విజేతలకు 1949 నుంచి పురస్కారాలు అందిస్తున్నారు. కొత్త ప్రతిభను, స్వతంత్ర చిత్రాలను ప్రోత్సహించేందుకుగాను గోల్డెన్ లయన్‌కు సాటిగా ఒరిజోంటి అవార్డును రెండు దశాబ్దాల క్రితం ప్రవేశపెట్టారు. ఈఏడాది గోల్డెన్ లయన్ అవార్‌డ్‌ను అమెరికాకు చెందిన ' ఫాదర్ మదర్ సిస్టర్ బ్రదర్' సినిమా ఎగిరేసుకుపోయింది.

# బిగ్‌బాస్ సీజన్ 9: కంటెస్టెంట్‌లు వీళ్లే.. సర్‌ప్రైజ్‌లు ఇవే..!

ప్రముఖ రియల్టీ షో బిగ్‌బాస్ తెలుగు సరికొత్త సీజన్ మొదలైంది. ఇప్పటివరకూ 8 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో సరికొత్త హంగులతో సెప్టెంబరు 7వ తేదీ నుంచిఆరంభమైంది. ఈసారి ఊహకందని మార్పులు.. ఊహించని మలుపులతో ఉంటుందని వ్యాఖ్యాతగా నాగార్జునచెప్పకనే చెప్పారు. ఈ సీజన్‌లో సెలబ్రిటీలతో పాటు, సామాన్యులకు సమాన అవకాశం ఇస్తున్నట్లు కూడా ప్రకటించారు. ఇందులో భాగంగా నిర్వహించిన బిగ్‌బాస్: అగ్ని పరీక్షను దాటుకుని 13మంది ఫైనల్‌కు చేరుకున్నారు. వీరి నుంచి ఆరుగురిని ఎంపిక చేసి హౌస్‌లోకి పంపారు.ఇక సెలబ్రిటీల నుంచి 9మంది ఈ సీజన్‌లో అడుగు పెట్టారు. మొత్తం బిగ్‌బాస్ సీజన్9లో 15మంది కంటెస్టెంట్‌లు అయ్యారు. ఈసారి బిగ్‌బాస్‌ను రెండు ఇళ్లుగా డిజైన్ చేసిన సంగతి తెలిసిందే. మెయిన్ హౌస్‌లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఇక అవుట్ హౌస్‌లో ఏమీ ఉండవు. అగ్నిపరీక్షలో తమ సత్తా చాటిన సామాన్యులు మెయిన్ హౌస్‌లో ఉంటారని, సెలబ్రిటీలుగా వచ్చిన వారిలో అవుట్ హౌస్‌లో ఉండాలని వ్యాఖ్యాత నాగార్జున సూచించారు. ఎప్పుడు ఏం జరుగుతుందో బిగ్‌బాస్ అప్‌డేట్స్ ఇస్తారని వివరించారు. సెలబ్రిటీల అసలు అగ్ని పరీక్ష ఇప్పుడు మొదలైందని హెచ్చరించారు.



బిగ్‌బాస్ సీజన్-9లో తొలి కంటెస్టెంట్‌గా బుల్లితెర నటి తనూజ పుట్టస్వామి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా 'నీ గురించి 9 మాటల్లో ప్రేక్షకులకు చెప్పు' అని నాగ్ అడగ్గా, తాను 'ఫ్యామిలీ గర్ల్, ఓవర్ థింకర్, సెన్సిటివ్, మూడీ, క్రేజీ, అందంగా ఉంటాను, బాగా వండుతా, అమాయకురాలిని, అనుకుంటే అస్సలు వదిలి పెట్టనితత్వం' అంటూ చెప్పకొచ్చింది. హౌస్‌లో మాత్రం అమాయకంగా ఉంటే కుదరదంటూ సరదాగా వ్యాఖ్యానించింది. తాను బిగ్‌బాస్ హౌస్‌లోకి వెళ్తున్నట్లు తన తల్లిదండ్రులకు తెలియదని చెప్పింది. వాళ్లు సంతోషించేలా నడుచుకుంటానని హామీ ఇచ్చింది.



ఇక ఈ సీజన్‌లో రెండో కంటెస్టెంట్‌గా నటి ఫ్లోరా షైనీ (ఆశాషైనీ) అడుగు పెట్టారు. 'నరసింహ నాయుడు', 'నువ్వు నాకు నచ్చావ్' వంటి చిత్రాలతో ఆమె తెలుగు ప్రేక్షకులకు పరిచయమే. కెరీర్ తొలినాళ్లలో వరుస అవకాశాలు దక్కించుకున్న తాను, ఆ తర్వాత ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నట్లు తెలిపారు. వాటిని అధిగమించి మళ్లీ తనని తాను నిరూపించుకున్నానని, బిగ్‌బాస్ వేదికతో మరోసారి నిలబడతానని అన్నారు.



ఇక సామాన్యుల నుంచి కల్యాణ్ పడాల హౌస్‌లోకి అడుగు పెట్టారు. బిగ్‌బాస్ టీమ్ నిర్వహించిన అగ్ని పరీక్ష దాటుకుని ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న కల్యాణ్‌కు ఎక్కువ ఓట్లు పడ్డాయి. దీంతో అతడు హౌస్‌లోకి అడుగు పెట్టిన మూడో కంటెస్టెంట్ అయినట్లు వ్యాఖ్యాత నాగార్జున ప్రకటించారు.



ఐదో కంటెస్టెంట్‌గా కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ బిగ్‌బాస్‌లోకి అడుగు పెట్టారు. తనకు ఈ రియాల్టీషో అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. తనతో సహా అందరూ బయట ఉన్నప్పుడు మాస్క్‌తో ఉంటారని, 'బిగ్‌బాస్'వంటి షోలలోనే అసలు స్వరూపం తెలుస్తుందని చెప్పకొచ్చారు. ఇక్కడ ఒకట్రెండు వారాలు నటించడం సులభమే కానీ, ఆ తర్వాత కుదరదని తెలిపారు. తనకు ఎలాంటి ఫిల్టర్స్ లేవని శ్రష్టి తెలిపారు.

ఈ సీజన్‌లో నాలుగో కంటెస్టెంట్‌గా సెలబ్రిటీల నుంచి ఇమ్మాన్యుయేల్ బిగ్‌బాస్ హౌస్‌లోకి అడుగు పెట్టారు. 'జబర్దస్త్' షో సహా పలు సినిమాల ద్వారా ఇమ్మాన్యుయేల్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. తనదైన కామెడీ టైమింగ్‌తో నవ్వించారు. ఇప్పుడు బిగ్‌బాస్ ప్రేక్షకులకు సైతం వినోదాన్ని పంచుతానని ఈ సందర్భంగా అన్నారు.





ఇక అగ్నిపరీక్షలో భాగంగా జ్యూరీ మెంబర్‌స్‌ను మెప్పించిన హరిత హరీశ్ అలియాస్ మాస్క్ మ్యాన్ బిగ్‌బాస్ సీజన్9లోకి అడుగు పెట్టారు. జ్యూరీ మెంబర్ అయిన బిందు మాధవి.. ఆయన పేరును ప్రకటించారు. హౌస్‌లోకి వెళ్లే ఛాన్స్ రావడంతో తన కల సాకారమైనట్లు హరీశ్ చెప్పారు. తాను జీవితంలో ఒత్తిడితో ఉన్నప్పుడు 'బిగ్‌బాస్' ఎంతో ఊరటనిచ్చిందన్నారు. సీజన్‌లో ఉన్నన్ని రోజులు తాను జుట్టు లేకుండా గుండుతోనే ఉంటానని వాగ్దానం చేశారు.



ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా అటు వెండితెర, ఇటు బుల్లితెరపై అలరించిన భరణి కూడా సీజన్9కు వచ్చారు. అయితే, తనతో ఓ వస్తువు తీసుకొచ్చారు. అదేంటో చూపించాలని బిగ్‌బాస్ కోరడంతో అందుకు భరణి నిరాకరించారు. దానిని హౌస్‌లోకి తీసుకెళ్తానని చెప్పారు. వస్తువులేవీ హౌస్‌లోకి తీసుకెళ్లడం కుదరదని చెప్పడంతో అందుకు భరణి కూడా అంగీకరించలేదు. ఆ వస్తువు ఏంటో చెప్పిన తర్వాతే హౌస్‌లోకి వెళ్లాలని లేకపోతే ఇంటికి వెళ్లిపోవచ్చని చెప్పడంతో భరణి హౌస్‌లోకి అడుగు పెట్టకుండానే బిగ్‌బాస్ సీజన్9 నుంచి వెళ్లిపోయారు. మళ్లీ కాసేపటి తర్వాత బాక్స్‌లో ఉన్న చైన్‌ను చూపించి హౌస్‌లోకి అడుగు పెట్టారు. దానితో తనుకున్న అనుబంధం గురించి హౌస్‌లో చెబుతానని అన్నారు.



బిగ్‌బాస్ హౌస్‌లోకి బుల్లితెర నటి, యాంకర్ రీతూ చౌదరి అడుగుపెట్టారు. తన అసలు పేరు దివ్య అని, స్కూల్‌లో ఆ పేరు నచ్చక రీతూ అని మార్చుకున్నట్లు చెప్పారు. 'మా అమ్మ నాకు బాగా క్లోజ్. నాన్న లేరు. ఆయన ఉన్నప్పుడు ది బెస్ట్. నా మనసులో ఒకటి పెట్టుకుని బయట ఒకటి మాట్లాడను. ఉన్నది ఉన్నట్లు మాట్లాడతా. ఎవరైనా ఆలోచించి మాట్లాడతారు.. నేను మాట్లాడిన తర్వాత ఆలోచిస్తా' అంటూ చెప్పారు.




మూడో సామాన్యుడిగా డిమోన్ పవన్ హౌస్‌లోకి అడుగు పెట్టారు. తాను జపనీస్ నవలలు బాగా చదువుతానని ఈ సందర్భంగా పవన్ చెప్పారు. అందులో పాత్రలు మొదట వీక్‌గా ఉండి, ఆ తర్వాత బలంగా అవుతాయని తాను కూడా జీవితంలో ఎదుగుతూ ఉండాలని డిమోన్ పవన్ అని పేరు పెట్టుకున్నట్లు చెప్పారు. జపనీస్ కామిక్‌లో సూపర్ పవర్ సన్ గోకు అంటే ఇష్టమని చెప్పారు. తాను మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడతానని అందరూ అంటారని, అదే ఈ బిగ్‌బాస్ సీజన్‌లో తనకు ఉపయోగపడుతుందని వివరించారు.





## స్టార్లు వస్తుంటారు.. పోతుంటారు



**రోహిత్, కోహ్లి లేకున్నా ఆట కొనసాగుతుంది**
**శ్రేయస్‌ను ఎంపిక చేయకపోవడం ఆశ్చర్యం**
**'ఈనాడు'తో మాజీ చీఫ్ కోచ్ రవిశాస్త్రి**

ఒక ఆటగాడు మూడు ఫార్మాట్లలో సుదీర్ఘ కాలం పాటు తన స్థానాన్ని సుస్థిరం చేసుకోగలిగితే.. జట్టులో కీలక వ్యక్తిగా మారగలిగితే అతడిని ఆపడం ఎవరి తరం కాదు. గతంలో ధోని, కోహ్లి మూడు ఫార్మాట్లలో రాణిస్తూ, సారథ్యం వహించడం చూశాం. గిల్ సమర్థుడని భావిస్తే మూడు ఫార్మాట్లకు కెప్టెన్‌గా నియమించడంలో తప్పేమీ లేదు. అన్ని ఫార్మాట్లలో సారథ్యానికి గిల్‌కు అర్హత, సమర్థత ఉన్నాయి. గిల్‌కు పదోన్నతి వల్ల సూర్యపై ఎలాంటి ఒత్తిడి, ప్రభావం ఉండవు. గిల్ చిన్నవాడు. భవిష్యత్తు కోసం అతడిని సానబెడుతున్నారు. ఇంగ్లాండ్‌లో తన నాయకత్వ లక్షణాలను గిల్ రుజువు చేసుకున్నాడు. వచ్చే దశాబ్దం పాటు అన్ని ఫార్మాట్లలో భారత జట్టుకు గిల్ మూలస్తంభంగా నిలుస్తాడు. టీ20 జట్టులో గిల్ వైస్ కెప్టెన్‌గా ఉండటం సూర్యకు సహాయంగా ఉంటుంది.

**స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మ లేని లోటు ఆసియా కప్‌లో కనిపిస్తుందా?**

పెద్ద పెద్ద ఆటగాళ్లు.. స్టార్ క్రికెటర్లు వస్తుంటారు, పోతుంటారు. ఆట ఎప్పట్లాగే కొనసాగుతుంది. టీ20 ఫార్మాట్లో అవకాశాలు కోకొల్లలు. కోహ్లి, రోహిత్‌ల మాదిరే కొత్త స్టార్లు ఆవిర్భవిస్తూనే ఉంటారు. ఆసియా కప్‌లో 50 ఓవర్ల ఫార్మాట్లో కోహ్లికి మంచి రికార్డుంది. ఈసారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరుగుతున్నందున సమీకరణాలు మారిపోతాయి. భారత బ్యాటింగ్ లైనప్ చాలా లోతుగా ఉంది. శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్ లాంటి ఆటగాళ్లకే జట్టులో చోటు దక్కలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కోహ్లి, రోహిత్ స్థానాల కోసం ముగ్గురు, నలుగురు ఆటగాళ్లు పోటీపడుతుండటం భారత క్రికెట్‌కు సానకూలాంశం. భారత్‌లో ప్రతిభకు కొదవలేదు. కానీ శ్రేయస్‌ను ఎంపిక చేయకపోవడం నాకెంతో ఆశ్చర్యం కలిగించింది. ఏదేమైనా పోటీ తీవ్రంగా ఉంటుంది కాబట్టి అవకాశాన్ని అందిపుచ్చుకోడానికి ప్రతి ఒక్కరు గట్టిగా ప్రయత్నిస్తారు. మూడు ఫార్మాట్లకు తగ్గట్లుగా భారత జట్లను తయారు చేయడం కీలకం. ముఖ్యంగా టీ20లలో. ప్రత్యేకమైన స్థానాలకు నిర్దిష్టమైన నైపుణ్యమున్న ఆటగాళ్లు అవసరం. జట్టులో సమతూకం అత్యంత ప్రధానం.

**టీ20 జట్టులో సంజు శాంసన్ పాత్ర ఎలా ఉండబోతుంది?**

టాప్3లో అత్యంత ప్రమాదకర బ్యాటర్ సంజు. ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించగలడు. అతడిని టాప్3లోనే ఆడించాలి. టీ20లలో భారత్ తరపున సంజుకు బలమైన రికార్డుంది. ఈ విషయంలో సంజు స్థానాన్ని భర్తీ చేయడం గిల్‌కు కూడా కష్టమే. గిల్ మరొకరి స్థానంలో ఆడాలి. సంజును ఓపెనర్‌గా ఆడిస్తే బాగుంటుంది. స్పెషలిస్టు బ్యాటర్‌గా అతను ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తే.. జితేశ్ శర్మను వికెట్ కీపర్ బ్యాటర్‌గా తీసుకోవచ్చు. వీరిద్దరి సేవల్ని జట్టు ఎలా ఉపయోగించుకుంటుందో చూడాలి. టీ20ల్లో సంజు దండిగా పరుగులు రాబట్టాలి. బ్యాటింగ్ ఆర్డర్‌లో అతడి స్థానాన్ని మార్చాల్సిన అవసరం లేదు.

**ఆసియా కప్‌లో భారత్ వ్యూహం ఎలా ఉండాలి?**

పిచ్ నెమ్మదిగా ఉంటే తప్ప టీ20 ప్రపంచకప్ తరహాలోనే భారత్ దూకుడుగా ఆడాలి. అలాంటప్పుడు మొదట పరిస్థితులకు అలవాటు పడాలి. ఆ తర్వాత దూకుడు విధానం కొనసాగించాలి. ఆసియా కప్‌లో భారత్ ఫేవరెట్. అయితే పొట్టి ఫార్మాట్ అనూహ్యమైనది. ఇది లాటరీ లాంటిదే. తమదైన రోజు అఫ్గానిస్థాన్ వంటి జట్టు తమ స్పిన్ బౌలింగ్‌తో ఎవరినైనా ఓడించగలదు. దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ నలుగురు స్పిన్నర్లను ఆడించింది. పరిస్థితులు అప్పట్లాగే ఉంటే నలుగురు స్పిన్నర్ల వ్యూహాన్ని కొనసాగించొచ్చు. ప్రస్తుతం టీ29ల్లో హార్దిక్ ఉత్తమ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్. తన అనుభవం, పవర్ హిట్టింగ్, మ్యాచ్ విన్నింగ్ సామర్థ్యం జట్టుకు కలిసొస్తాయి. దుబాయ్ పరిస్థితుల్లో హార్దిక్, శివమ్ దూబె ఇద్దరూ జట్టుకు ఉపయోగపడొచ్చు. స్పిన్ బౌలింగ్‌లో విధ్వంసం సృష్టించగలిగే దూబె బంతితోనూ సహకారం అందిస్తాడు. ఫామ్, పిచ్ పరిస్థితులపై ఎంపిక ఆధారపడి ఉంటుంది. హార్దిక్, దూబె, రింకూ సింగ్ ఫినిషర్ పాత్రను పోషించొచ్చు.

# సబలెంకా విజయఢంకా

**మళ్లీ యుఎస్ ఓపెన్ కైవసం**
**ఫైనల్లో అనిసిమోవాపై గెలుపు**

**గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఒకసారి ఫైనల్ చేరడమే కష్టం.. అలాంటిది ఒకే సీజన్లో రెండుసార్లు తుది పోరులో అడుగుపెట్టినా రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంటే? ఆ ప్లేయర్ మానసిక స్థితి ఎలా ఉంటుంది? అలాంటి స్థితిలోనే యుఎస్ ఓపెన్ ఫైనల్ ఆడిన అర్యానా సబలెంకా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంది. కానీ ఈసారి ఆమె లొంగలేదు. కప్ గెలిచేదాకా వదల్లేదు. స్థానిక క్రీడాకారిణి అనిసిమోవా పోరాడినప్పటికీ.. పట్టు వదలని సబలెంకా, ఫ్లషింగ్ మెడోస్‌లో టైటిల్‌ను నిలబెట్టుకుంది.**

న్యూయార్క్

డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకా అదరగొట్టింది. ఫామ్ కొనసాగిస్తూ.. ప్రస్తుత మహిళల టెన్నిస్‌లో హార్డ్ కోర్టులో తన ప్రత్యేకతను నిరూపించుకుంటూ.. మరోసారి యుఎస్ ఓపెన్ ఛాంపియన్ అయింది. మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ సబలెంకా (బెలారస్) 63, 76 (73)తో ఎనిమిదో సీడ్ అనిసిమోవా (అమెరికా)ను ఓడించింది. మ్యాచ్‌లో ఆధిపత్యం సబలెంకాదే అయినా.. అనిసిమోవా తన పోరాటంతో ఆకట్టుకుంది. ముఖ్యంగా రెండో సెట్లో సబలెంకాను బాగా ఇబ్బందిపెట్టింది. అయినా ఒత్తిడిని తట్టుకుని సబలెంకా నిలిచింది. తొలి సెట్లో బలమైన ఫోర్‌హ్యాండ్ షాట్లతో సబలెంకా.. మెరుపు క్రాస్ కోర్టు విన్నర్లతో అనిసిమోవా విజృంభించడంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. తొలి నాలుగు గేమ్‌లలోనే ఒకరి సర్వీసులు ఒకరు బ్రేక్ చేసుకున్నారు. అయితే ఎనిమిదో గేమ్‌లో మరో బ్రేక్ సాధించిన సబలెంకా 53తో ఆధిక్యంలోకి వెళ్లింది. అదే జోరుతో సెట్ గెలిచింది. రెండో సెట్లో సబలెంకా మరింత దూకుడుగా.. ఆత్మవిశ్వాసంతో ఆడింది. బలమైన సర్వీసులతో ప్రత్యర్థికి పరీక్ష పెట్టింది. 31తో ఆధిక్యంలో నిలవడంతో సబలెంకా తేలిగ్గా రెండో సెట్, మ్యాచ్ గెలుస్తుందేమో అనిపించింది.

అనిసిమోవా పోరాటం: ఓటమికి చేరువలో ఉన్న స్థితిలో అనిసిమోవా గొప్పగా పోరాడింది. సబలెంకా 54తో ఛాంపియన్‌షిప్ కోసం సర్వీస్ చేస్తున్న దశలో ఈ అమెరికా అమ్మాయి బ్రేక్ సాధించింది. రిటర్న్ చేసే క్రమంలో సబలెంకా ఓ షాట్‌ను నెట్‌కు కొట్టడంతో అనిసిమోవా 55తో స్కోరు సమం చేసింది. అదే జోరుతో సెట్‌ను టైబ్రేకర్‌కు మళ్లించింది. మ్యాచ్ మలుపు తిరుగుతుందేమో అనిపించిన సందర్భమిది. తానాడిన గత రెండు ఫైనల్స్‌లో ఒత్తిడికి చిత్తయిన సబలెంకా ఈసారి ఆ పరిస్థితి రానీయలేదు. తప్పులకు తావీయకుండా ప్రత్యర్థిపై తన ఒత్తిడిని మళ్లించిన సబలెంకా.. టైబ్రేకర్‌లో పైచేయి సాధించింది. మెరుపు సర్వీసులతో విజృంభించిన ఆమె.. సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. తన సర్వీస్‌లో అనిసిమోవా షాట్‌ను కోర్టు బయటకు కొట్టడంతో సబలెంకా సంబరాల్లో మునిగిపోయింది. మ్యాచ్‌లో ఒక ఏస్, 13 విన్నర్లు కొట్టిన ఆమె.. అయిదుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసింది. 29 అనవసర తప్పిదాలు, 7 డబుల్‌ఫాల్ట్స్ చేసిన అనిసిమోవా మూల్యం చెల్లించుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్ టైటిల్‌ను గ్రానోలర్స్ (స్పెయిన్)జెబాలాస్ (అర్జెంటీనా) జంట గెలుచుకుంది. ఫైనల్లో గ్రానోలర్స్ ద్వయం 36, 76 (74), 75తో సాలిస్‌బరిస్కూప్‌స్కీ (బ్రిటన్) జంటను ఓడించింది.

4 సబలెంకా సాధించిన గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు. ఆస్ట్రేలియన్ ఓపెన్ (2023, 24), యుఎస్ ఓపెన్ (2024, 2025)లో రెండేసి టైటిళ్లు గెలిచింది.

యుఎస్ ఓపెన్ టైటిల్ నెగ్గిన సబలెంకాకు రూ.44 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది.

**ఆమెతో ఆట 'హార్డ్' గురూ**

ఫ్రెంచ్ ఓపెన్ పేరు చెబితే రఫెల్ నాదల్, వింబుల్డన్ అనగానే ఫెదరర్ గుర్తుకొస్తారు. మరి ప్రస్తుత మహిళల టెన్నిస్‌లో హార్డ్ కోర్టులు అనగానే సబలెంకా పేరు చెప్పాలేమో! తన ఆటతో ఆమె వేసిన ముద్ర అలాంటిది. ఇప్పటిదాకా సబలెంకా గెలిచిన నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు ఈ కోర్టుల్లో సాధించినవే. హార్డ్ కోర్టుల్లో 2023 నుంచి మొదలైన సబలెంకా ప్రస్థానం ఇప్పటికి అప్రతిహతంగా సాగుతోంది. 27 ఏళ్ల ఈ బెలారస్ అమ్మాయి.. గత మూడేళ్ల నుంచి హార్‌డ్‌కోర్టుల్లో ఆడిన 41 మ్యాచ్‌ల్లో 39 గెలిచింది. యుఎస్ ఓపెన్లో చివరి మూడేళ్లూ ఆమె ఫైనల్‌కు వచ్చింది. 2023 టోర్నీ తుదిపోరులో కొకో గాఫ్ చేతిలో పరాజయం చవిచూసిన సబలెంకా.. పోయిన చోటే వెతుక్కుంది. అక్కడే వరుసగా రెండు టైటిళ్లు (2024, 25) సాధించింది. చరిత్రలో వరుసగా ఆరు హార్‌డ్‌కోర్టు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన మూడో ప్లేయర్ సబలెంకా. అమెరికా అమ్మాయిలు కొకో గాఫ్, అనిసిమోవా, జెస్సికా పెగులా బరిలో ఉన్న యుఎస్ ఓపెన్లో టైటిల్ నిలబెట్టుకోవడం అంత తేలిక కాదు. అందులోనూ గత రెండు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో ఓడి.. మానసికంగా వెనుకంజలో ఉన్న సబలెంకా.. యుఎస్ ఓపెన్లో విజేతగా నిలుస్తుందని ఎవరూ ఊహించలేదు. ఈ టోర్నీకి ముందు పడిన శ్రమ.. ఎలాగైనా సాధించాలన్న పట్టుదల ఫ్లషింగ్ మెడోస్‌లో మరోసారి ఆమెను విజేతగా నిలబెట్టాయి. కోచ్ ఆంటోన్ డబ్రోవ్, ప్రాక్టీస్ భాగస్వామి ఆండ్రి వెస్లెవ్‌స్కీ, ఫిట్‌నెస్ కోచ్ జేసర్ స్టాకీ.. సబలెంకాకు మద్దతుగా నిలిచారు. మనసు ప్రశాంతంగా ఉండేందుకు పుస్తక పఠనం చేయడం కూడా సబలెంకాకు లాభించింది. ఎర్రమట్టి కోర్టుల్లో ఆడే ఫ్రెంచ్ ఓపెన్‌లో ఇగా స్వైటెక్ అదరగొడుతుంటే.. సబలెంకా యుఎస్, ఆస్ట్రేలియన్ ఓపెన్‌లను తన చిరునామాగా మార్చుకుంది.





# యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా కార్లోస్ అల్కరాస్



యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాస్ నిలిచాడు. హోరాహోరీగా సాగిన ఫైనల్లో యానిక్ సినర్ ను 62, 36, 61, 64 తేడాతో మట్టికరిపించాడు. ఈ విజయంతో 65 వారాలుగా ప్రపంచ నంబర్ 1 స్థానంలో ఉన్న సినర్‌ను వెనక్కి నెట్టి అల్కరాస్ మళ్లీ టాప్ ర్యాంకు దక్కించుకున్నాడు. మొత్తం 2 గంటల 42 నిమిషాల పాటు సాగిన ఫైనల్‌లో తొలి సెట్‌ను అల్కరాస్ అలవోకగా నెగ్గాడు. రెండో సెట్‌లో కార్లోస్ తేలిపోయినప్పటికీ, మూడో సెట్‌లో విజృంభించాడు. దూకుడుగా ఆడి 61 తేడాతో సెట్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక కీలక నాలుగో సెట్‌లో ఇరువురు ఆటగాళ్లు హోరాహోరీగా తలపడ్డప్పటికీ అల్కరాస్ ఒత్తిడిని అధిగమించి విజేతగా అవతరించాడు. అల్కరాస్‌కు ఇది ఆరో గ్రాండ్‌స్లామ్ టైటిల్ కాగా, రెండో యూఎస్ ఓపెన్. ఈ ఏడాది జరిగిన మూడు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో అల్కరాస్, సినర్ పోటీ పడగా.. తొలుత ఫ్రెంచ్ ఓపెన్‌ను కార్లోస్ గెలుచుకోగా, వింబుల్డన్‌ను సినర్ సొంతం చేసుకున్నాడు. ఈ విజయంతో ఒకే ఏడాదిలో అల్కరాస్ రెండు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు నెగ్గినట్లు అయింది.

# తెలుగు టైటాన్స్‌కు రెండో విజయం

విశాఖ స్పోర్ట్స్ : ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్ లో తెలుగు టైటాన్స్ రెండో విజయాన్ని సాధించింది. ఆదివారం జరిగిన మ్యాచ్ లో టైటాన్స్ 44–34 తో బెంగాల్ వారియర్స్‌పై నెగ్గింది. టైటాన్స్ జట్టులో భరత్ 12, విజయ్ 11 పాయింట్లు సాధించారు. రెయిడర్ చేతన్ సాహు, డిఫెండర్ అంకిత్ చెరో 5 పాయింట్లు చేశారు. బెంగాల్ తరపున కెప్టెన్ దేవాంక్ ఒంటరి పోరాటం చేసి 13 పాయింట్లు సాధించాడు.

డిఫెండర్లలో నితీశ్ (6), ఆశిష్ (5) మెరుగ్గా ఆడారు. అనంతరం పోటాపోటీగా జరిగిన రెండో మ్యాచ్‌లో రెండుసార్లు విజేతగా నిలిచిన జైపూర్ పింక్ పాంథర్స్ 35–36తో దబంగ్ ఢిల్లీ చేతిలో ఓడిపోయింది. దబంగ్ కెప్టెన్ అశు మలిక్ 21 పాయింట్లు సాధించాడు. జైపూర్ తరపున రెయిడర్లు నితిన్ (14), సాహిత్ (10) రాణించారు. నేడు జరిగే మ్యాచ్‌ల్లో హరియాణాతో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్‌తో పట్నా పైరేట్స్ తలపడతాయి.



## ఇంగ్లాండ్ 342 పరుగుల తేడాతో..



సౌథాంప్టన్: వన్డేల్లో ఓ జట్టు 342 పరుగులు చేస్తే అది భారీ స్కోరు. అలాంటిది ఒక జట్టు అన్ని పరుగుల తేడాతో గెలిస్తే అద్భుతమే కదా! ఇంగ్లాండ్ అదే చేసింది. పైగా ఆ జట్టు చిన్నాచితకా జట్టు మీద ఇలా గెలవలేదు. ప్రపంచ మేటి జట్లలో ఒకటైన దక్షిణాఫ్రికాపై ఇంత తేడాతో నెగ్గి ప్రపంచ రికార్డు నెలకొల్పింది. మూడు వన్డేల సిరీస్‌ను ఇప్పటికే 20తో గెలుచుకున్న సఫారీ జట్టు.. చివరి మ్యాచ్‌లో మాత్రం ఇలా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. జాకబ్ బెతెల్ (110; 82 బంతుల్లో 13×4, 3×6), జో రూట్ (100; 96 బంతుల్లో 6×4), బట్లర్ (62 నాటౌట్; 32 బంతుల్లో 8×4, 1×6), జేమీ స్మిత్ (62; 48 బంతుల్లో 9×4, 1×6) మెరుపులతో 5 వికెట్ల నష్టానికి 414 పరుగుల భారీ స్కోరు సాధించింది. కేశవ్ మహరాజ్, కార్బిన్ బోష్ చెరో రెండు వికెట్లు తీశారు. అరంగేట్ర బౌలర్ కొడి యూసుఫ్ వికెట్ లేకుండా 80 పరుగులు సమర్పించుకోగా.. బర్గర్ వికెట్ పడగొట్టకుండా ఏకంగా 95 పరుగులు ఇచ్చుకున్నాడు. అనంతరం జోఫ్రా ఆర్చర్ (4/18), అడిల్ రషీద్ (3/13), బ్రైడన్ కార్స్ (2/33)ల ధాటికి దక్షిణాఫ్రికా 20.5 ఓవర్లలో 72 పరుగులకే కుప్పకూలింది. ఒక దశలో 24 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు.. బోష్ (20), కేశవ్ (17)ల పోరాటంతో ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది.

342

ఇంగ్లాండ్ గెలుపు అంతరం. వన్డేల్లో పరుగుల పరంగా ఇదే అతి పెద్ద విజయం. 2023లో శ్రీలంకపై తిరువనంతపురంలో భారత్ 317 పరుగులతో నెలకొల్పిన రికార్డు బద్దలైంది.

## భారత్‌దే ఆసియాకప్

భారత పురుషుల హాకీ జట్టు అదరగొట్టింది. తిరుగులేని ఆధిపత్యంతో ఆసియాకప్‌ను గెలుచుకుని ప్రపంచకప్‌నకు అర్హత సాధించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో 41తో డిఫెండింగ్ ఛాంపియన్ దక్షిణ కొరియాపై ఘనవిజయం సాధించింది. భారత్ తరపున దిల్‌ప్రీత్ సింగ్ (28వ, 45వ) రెండు గోల్స్ కొట్టగా.. సుఖ్‌జీత్ (1వ), అమిత్ రొహిదాస్ (50వ) చెరో గోల్ సాధించారు. దక్షిణ కొరియా తరపున నమోదైన ఏకైక గోల్‌ను డైన్ సన్ (51వ) కొట్టాడు. అజేయ రికార్డుతో భారత్ టోర్నమెంట్‌ను ముగించింది. అయిదు మ్యాచ్‌ల్లో గెలిచిన ఆ జట్టు.. ఓ మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. భారత్ పూల్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. ఆ తర్వాత సూపర్ 4లో మలేసియాను 41తో, చైనాను 71తో చిత్తు చేసింది. అంతకన్నా ముందు కొరియాతో మ్యాచ్‌ను 22తో డ్రాగా ముగించింది. భారత్‌కు ఇది నాలుగో ఆసియాకప్ టైటిల్. ఆ జట్టు ఇంతకుముందు 2003, 2007, 2017లో ఈ టోర్నీ విజేతగా నిలిచింది. దక్షిణ కొరియా ఈ టైటిల్‌ను అయిదుసార్లు (1994, 1999, 2009, 2013, 2022) సొంతం చేసుకుంది. వచ్చే హాకీ ప్రపంచ కప్ 2026 ఆగస్టు 14 నుంచి 30 వరకు జరుగుతుంది. బెల్జియం, నెదర్లాండ్స్ ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యమివ్వనున్నాయి.

